క్లుప్తంగా

ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ హుండీలను బుధవారం లెక్కించారు. 53 రోజులకు గాను రూ. 4,46,343 ఆదాయం సమకూరినట్లు ఈఓ మోహన్ తెలిపారు.

రూ.1,02,116 పలికిన లడ్డూ

చౌటుప్పల్: మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో శ్రీసీతారామాంజనేయ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి శోభాయాత్ర బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో వర్కాల రాజకుమార్ రూ.1,02,116కు లడ్డూ కైవసం చేసుకున్నాడు. కార్యక్రమంలో మాచర్ల కృష్ణ, గడ్డం నర్సింహ, గుర్రం యాదిరెడ్డి, వర్కాల శ్రావణ్‌కుమార్, కుంట్ల వినయ్‌రెడ్డి, జిల్లా పండరినాథ్ తదితరులు ఉన్నారు.

చేనేత సంఘం సమావేశం

చౌటుప్పల్ : చౌటుప్పల్ చేనేత సహకార సంఘం 48వ వార్షిక, 60వ సాధారణ సర్వసభ్య సమావేశం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా 2022–23 జమ, ఖర్చులను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ జిల్లా డీఓ ఎస్.ప్రసాద్, చిక్క నర్సింహ్మ, మాణిక్యం, ప్రసాద్, స్వామి, నర్సింహ, రవీందర్, శ్రీరాములు, ప్రభాకర్, ధనుంజయ, వాసుదేవ్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

సంస్థాన్ నారాయణపురం: రైతు సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. జమాఖర్చులు, అంచనా లావాదేవీలను సభ్యులకు వివరించారు. సమావేశంలో డైరెక్టర్‌లు బోడ్డుపల్లి గాలయ్య, అంజయ్య, చెరకుపల్లి నర్సింహ, గడ్డం పాపమ్మ, సీఈఓ శేఖర్, శంకర్, వెంకటేష్, యాదయ్య, రవి పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెడితే ఊరుకోం

మోత్కూరు : అర్హులకే సంక్షేమ పథకాలు అందజేయాలని ఆందోళనలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని కాంగ్రెస్ మోత్కూరు మున్సిపల్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న, ఉయ్యాల అంజయ్య, బందెల రవి, అవిశెట్టి రాజు, నిమ్మల శ్రీను, అవిశెటి కిరణ్ పాల్గొన్నారు.

పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడిగా యుగేంధర్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పద్మశాలీ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి సీత శ్రీరాములు శ్రేష్టి పర్యవేక్షణలో బుధవారం పద్మశాలీ యువజన సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా గంజి యుగేందర్ సమీప అభ్యర్థి కుడికాల బాలరామ్‌పై 175 ఓట్లతో గెలుపొందాడు. ఉపాధ్యక్షుడిగా రుద్ర చంద్రప్రకాశ్, ప్రధానకార్యదర్శిగా ఆడెపు అరవింద్, సహాయకార్యదర్శిగా అయిటిపాముల ధర్మేందర్, కోశాధికారిగా సూరెపల్లి జగదీశ్, సభ్యులుగా మూశం శ్రీను, భోగ సాయితేజ, ఏలే శివకుమార్, చిలువేరు ఉదయ్‌కుమార్, భాస్కర్ ఎన్నికయ్యారు.

సంక్షేమ పథకాల వర్తింపులో అర్హులకు అన్యాయం

భువనగిరిటౌన్ : సంక్షేమ పథకాల వర్తింపులో అర్హులకు అన్యాయం జరుగుతుందోని దళిత హక్కుల పోరాట సమితి(డీ హెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధర్నాకు సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుపాక దయాకర్, లింగస్వామి, మహేష్, ఇమ్రాన్, హేమలత, యాదగిరి, రవీందర్,గడ్డం లక్ష్మయ్య, నరసింహ, దాసరి అంజయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సమ్మెకు డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులు వసంత, ముంతాజ్ బేగం, లింగ, దయాకర్ తదితరులు ఉన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచి మేనేజర్ డి.రాజేందర్ ప్రసాద్ కోరారు. బుధవారం స్థానిక గ్రామీణ వికాస బ్యాంకు ముందు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం పి.శివకుమార్, రాజు, సత్యవర్ధని, నాగరాజు, గాయత్రి, అపర్ణ, రాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఎన్‌డీసీసీ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆబ్యాంక్ మోత్కూరు బ్రాంచ్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీఈఓ యాస కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి సర్పంచ్ కోడె నగేష్, జహంగీర్, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి గణనాథుడు

నవరాత్రులు విశేష పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాలు, గ్రామాల్లో బుధవారం వినాయక శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలు.. డీజేలు, బ్యాండు మేళాలు, డప్పు చప్పుళ్లతో గణపయ్య శోభాయాత్ర వైభవంగా సాగింది. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



భువనగిరి : చెరువులో గణనాథుడి నిమజ్జనం



కౌన్సిలర్ కాసర్ల మంజులశ్రీనివాస్ రెడ్డి దంపతులకు లడ్డూ అందజేస్తున్న ఎమ్మెల్యే



భక్తులతో కిటకిటలాడుతున్న భువనగిరి చెరువు కట్ట



భువనగిరి : సాయిబాబా ఆలయం వద్ద గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



చౌటుప్పల్ : పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



రామన్నపేట : గణేశ్ నిమజ్జన వేడుకల్లో కోలాటం ఆడుతున్న మహిళా భక్తులు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకట్లే

రామన్నపేట : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకటి రోజులు వస్తాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలో రూ. 1.20కోట్ల వ్యయంతో నిర్మించనున్న సింగిల్ విండో కార్యాలయ భవనం, గోదాములు రూ. 10లక్షలో నిర్మించనున్న విశ్వకర్మ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించిందని ఆరోపించారు. ఈ నెల 29న రామన్నపేటలో నిర్వహించనున్న మంత్రుల పర్యటనను జయప్రదం చేయాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, పిట్ట కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, కోళ్ల స్వామి, ముత్యాల సుజాత, చెరుకు సోమయ్య, యాదయ్య, ఎంపీటీసీలు నర్సింహ, పారిజాత, వెంకటేశ్వరాచారి, సీఈఓ జంగారెడ్డి, డైరెక్టర్లు ధనమ్మ, వెంకట్‌రెడ్డి, యాదయ్య, రాంరెడ్డి, అక్కమ్మ, ఆంజనేయులు, అంజమ్మ, కొండల్ రెడ్డి, ఉదయ్‌రెడ్డి, పున్న జగన్మోహన్ పాల్గొన్నారు.



సింగిల్‌విండో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భూదాన్‌పోచంపల్లి : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మోడ్రన్ ధోబీఘాట్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే 13వ వార్డులో సీసీ రోడ్డు పనులు, నాయీబ్రాహ్మణ సంఘ భవన్, శంకుస్థాపన చేశారు. అనంతరం 4వ వార్డుకు చెందిన అనారోగ్యంతో మృతిచెందిన పెద్దల పెంటయ్య మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, తడక రమేశ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతివిష్ణు, దేవరాయ కుమార్, ఇబ్రహీంపట్నం రమేశ్, ప్రభాకర్, లింగయ్య, సైదుగాని స్వామి, సుధాకర్ రెడ్డి, సీత వెంకటేశం, చిల్వేరు బాలనర్సింహ, గునిగంటి మల్లేశం, సీత శ్రవన్ పాల్గొన్నారు.



ధోబీఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

చౌటుప్పల్ : కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో బుధవారం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించారు. 68మందికి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేశారు. తన వంతుగా చీరను బహుకరించి లబ్ధిదారులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాథరావు, తహసీల్దార్ హరికృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దీన్‌దయాళ్, ఆర్అండ్ బీ డీఈ షహనాజ్, ఏఈ లింగయ్య, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ.బాణాల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, రమాదేవి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, సిరౌడి బాలరాజు ఉన్నారు.

ఇళ్లు రాలేదని మహిళల నిరసన..

అర్హులైన తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రాలేదని ఆరోపిస్తూ పలువురు మహిళలు నిరసన తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవాన్ని ముగించుకుని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బయలుదేరే క్రమంలో పలువురు మహిళలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారిని పోలీసులు, స్థానికులు సముదాయించారు. అన్ని అర్హతలు ఉన్నా తమకు ఇళ్లు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



చౌటుప్పల్ : డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సాగు జలాలు అందిస్తా : ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం: మండలానికి సాగు జలాలు అందించి ఇక్కడి ప్రజల కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను బుధవారం ప్రారంభించారు. 64 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 25 మందికి ఇళ్ల స్థలాల ధ్రువీకరణ పత్రాలను, తన సొంత ఖర్చులతో మహిళలకు చీరను అందజేశారు. పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేసిన ఆర్డర్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో డీపీఓ సునంద, చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథరావు, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, పీఏసీఎస్ చైర్మన్లు జక్కడి జంగారెడ్డి, యాదిరెడ్డి, సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ సభ్యులు యాదయ్య, పావని, వెంకటేశం, బక్కయ్య పాల్గొన్నారు.


ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

యాదగిరిగుట్ట: ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. మండలంలోని బాహుపేటకు చెందిన ఆరె రాజుగౌడ్, పంజాల ఉపేందర్, శ్రీశైలం, చాంద్‌పాషా, ఆలేరు మండలం రాఘావపురానికి చెందిన కరికే బీరయ్య, గౌడ సిద్దిరాజు, మద్దెల సురేష్‌లతో పాటు పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీకి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సర్పంచ్‌లు కుండె పద్మ, రాంప్రసాద్, కసావు శ్రీనివాస్‌గౌడ్, కవిడె మహేందర్, పరిదె సంతోష్, మల్లేష్, బాలరాజు పాల్గొన్నారు.

చెత్త వాహనాలు వస్తలేవు

- క్రమంతప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి
- అన్ని వీధుల్లో డ్రెయినేజీలు నిర్మించండి
- 'సాక్షి' ఫోన్ ఇన్‌లో మోత్కూరు వాసులు
- పరిష్కారానికి హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య పనులు సరిగా చేపట్టడం లేదు. ఇంటింటికీ చెత్త సేకరణ వాహనాలు వస్తలేవు. ఫాగింగ్ చేయకపోవడంతో దోమల బెడద అధికమయిందని మోత్కూరు పట్టణవాసులు వాపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోపారిశుద్ధ్యం, అస్తవ్యస్త డ్రెయినేజీలపై బుధవారం సాక్షి నిర్వహించిన ఫోన్ ఇన్ ప్రోగాం ద్వారా ప్రజల తమ సమస్యలు ఏకరువుపెట్టారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ స్పందిస్తూ వార్డుల్లో స్వయంగా పర్యటించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు విన్నవించిన సమస్యలు, కమిషనర్ సమాధానం వారి మాటల్లోనే.. –మోత్కూరు



ఫోన్ ద్వారా సమస్యలు విని నోట్ చేసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్

ప్రశ్న : 7వ వార్డు పరిధిలోని సినిమా థియేటర్ ఏరియాలో ఇంటింటికి చెత్త వాహనాలు వస్తలేవు లేదు. దోమత బెడద పెరిగింది.

– రాణి, రేఖ, మంజుల, ఆదిలక్ష్మి, బొడిగె శ్రీను, సినిమా థియేటర్ ఏరియా

కమిషనర్ : క్రమం తప్పకుండా చెత్త సేకరణ వాహనాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. సిబ్బందికి సహకరించండి. వీధులు, ఓపెన్ ప్లాట్లలో పెరిగిన చెట్లను తొలగిస్తాం.

ప్రశ్న : గ్రామీణ వికాస బ్యాంకు ఎదురుగా ఉన్న కాలనీలో డ్రెయినేజీ కోసం గోతులు తవ్వి ఆరు నెలలు కావస్తుంది.

–గాదె వెంకటేశ్వర్లు గ్రామీణ బ్యాంక్ ఎదురుగా ఉన్న కాలనీ

కమిషనర్ : కాంట్రాక్టర్ వర్క్ గిట్టుబాటు కావడం లేదని, డ్రెయిన్ నిర్మాణంలో జాప్యం చేస్తున్నారు. చర్యలు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం.

ప్రశ్న : భువనగిరి మెయిన్ రోడ్డు వైపు పాత పెట్రోల్ బంక్ ఏరియాలో డ్రెయినేజీ నిర్మించాలి.

–వసంత, పాత పెట్రోల్ బంక్ ఏరియా

కమిషనర్ : మున్సిపాలిటీకి నిధులు వస్తున్నాయి. వాటితో ప్రాధాన్యత ప్రకారం అన్ని వీధుల్లో డ్రెయినేజీలు నిర్మిస్తాం.

ప్రశ్న : పాత బస్టాండ్ ఏరియాలో దోర్నాల ప్రమీళ, జెటంగి మల్లయ్య ఇళ్లు శిథిలావస్థకు చేరాయి. వాటిని తొలగించాలి.

– మేక నాగమణి, పాత బస్టాండ్ ఏరియా

కమిషనర్ : ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. వారు కాదంటే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తొలగిస్తాం.

ప్రశ్న : ఆరెగూడెంలోని వీధుల్లో గడ్డి పెరిగి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. –కన్నెబోయిన కృష్ణ, ఆరెగూడెం.

కమిషనర్ : గడ్డిపై మందు కొట్టిస్తాం.

ప్రశ్న : డ్రైవర్స్ కాలనీలో పందులు, కోతుల బెడద పెరిగింది.

–జానిపాషా, డ్రైవర్స్ కాలనీ.

కమిషనర్ : పందుల యజమానులకు నోటీసులు ఇచ్చి తరలించేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : యాదవ కాలనీ, రామలింగేశ్వర ఆలయ ఏరియాలో డ్రెయినేజీలు లేవు.

–కూనంపల్లి సోమనర్సయ్య, చేతరాశి వెంకన్న, కాలనీవాసులు

కమిషనర్ : డ్రెయినేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : అన్నెపువాడలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు లేక ఇబ్బందులు పడుతున్నాం.

–కారుపోతుల వెంకన్న, అన్నెపువాడ.

కమిషనర్ : బడ్జెట్‌లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించే విధంగా చూస్తాం.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

భువనగిరి : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సత్యనారాయణ, బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య, బొబ్బల కేశవరెడ్డి, వెంకట రెడ్డి, సుధీర్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, భగత్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ పద్మశాలీ సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ వినయ్‌కృష్ణా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, మహేష్, రాములు ఉన్నారు.

భువనగిరిరూరల్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, ఎంపీఓ అనురాధ దేవి, ఏపీఓ బాలస్వామి, చంద్రయ్యయాదవ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే గొంగిడి సునీత నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, ఆడెపు బాలస్వామి, చంద్రకళ, పాశికంటి శ్రీను, పత్తి వెంకటేష్, సంతోష్, మురళి, దశరథ, రమణారెడ్డి, బింగి రవి, రాజు, బాలయ్య, అజయ్, నర్సింహులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి

యాదగిరిగుట్ట: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న బిరుదు ఇవ్వాలని కోరుతూ అఖిల భారత పద్మశాలీ అన్నసత్రం యాదగిరిగుట్ట కార్యవర్గం ఆధ్వర్యంలో బుధవారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ధీకొండ జోగయ్య, వెంకటేష్, రచ్చ శ్రీనివాస్, కాటబత్తిని ఆంజనేయులు, నాగభూషణం పాల్గొన్నారు.

రామన్నపేట : ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ పోరాటం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం రామన్నపేటలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్ నాయకులు పున్న జగన్మోహన్, సంగిశెట్టి సుదర్శన్, జెల్ల వెంకటేశం, పున్న వెంకటేశం, వనం భిక్షపతి, కొంగరి జానయ్య, రాపోలు స్వామి, ఉమేష్ పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

వలిగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం , గ్రంథాలయం , పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేష్ ,సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్ , యాదయ్య , వెంకట రమణ ,సాయిని యాదగిరి, ఎపిఓ కేదారీశ్వర్, రవి, తవుటం నరహరి, సత్యనారాయణ, రాపోలు శ్రీనివాస్, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. చిన్నకొండూర్ చౌరస్తాలోని బాపూజీ కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు వేసి నివాళులర్పించారు. బాపూజీ స్మారక సేవా సమితి అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బడుగు లక్ష్మయ్య, ‌ భిక్షపతి, చిక్క నర్సింహ్మ, బడుగు మాణ్యిం, పెద్ది జగదీష్, పోలోజు శ్రీధర్ బాబు, సందగళ్ల సతీష్, గుర్రం రవీందర్, గోశిక చక్రపాణి, గోశిక బాలరాజు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాలయ్య, సుదర్శన్, సతీష్ పాల్గొన్నారు.

గుండాల : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య, పద్మశాలీ కుల సంఘం అధ్యక్షుడు కస్తూరి మధు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సి.శ్రీకాంత్, శాఖా గ్రంథాలయంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరిలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పద్మశాలీ సంఘం పట్టణ, మండల, మహిళా విభాగం బీజేపీ, ఓబీసీ మోర్చా, బీసీ రిజర్వేషన్ల సాధన సమితిల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలను బహూకరించారు. ఆయా కార్యక్రమాలలో పాశికంటి లక్ష్మీనర్సయ్య, రేగోటి ఉషారాణి, కొక్కుల సత్యనారాయణ, బుర్ర శ్రీను, నిలిగొండ మత్స్యగిరి, పోచం సోమయ్య, ముత్తినేని తిరుమలేష్, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, బాలుచారి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలవ్యాప్తంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు నివాళులర్పించారు.

ఆత్మకూరు(ఎం): కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం , పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్, పద్మశాలీ సంఘం నాయకులు నోముల యాదగిరి, రాజు, వంగ శ్రీనువాస్, సుల్తాన్ పురుషోత్తం, భిక్షపతి పాల్గొన్నారు.

రాజాపేట : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, సుదర్శన్, అశోక్ గౌడ్, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జశ్వంత్, శ్రీనివాస్ రేగు సిద్ధులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయసాధనకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, ధనుంజయ్య, వెంకటేశం, జ్ఞానేశ్వర్, భారత వాసుదేవ్, రమేశ్, భారత లవకుమార్, సీత దామోదర్, శశికళ, కౌన్సిలర్లు భోగ భానుమతి, రవి, గుండు మధు, సీత వెంకటేశం, భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, చంద్రంయాదవ్, పాండు, శివ, బస్వలింగం తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వేముల నాగరాజు, శివమణి, నరేందర్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమిషనర్ కె. నర్సింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, మండల వైద్యాధికారి యాదగిరి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్ పాల్గొన్నారు.

మినీ గ్రంథాలయం ప్రారంభం

భువనగిరిరూరల్ : మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ గ్రంథాలయాన్ని బుధవారం ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ , గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ అమరేందర్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, తుక్కాపూర్ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, సర్పంచ్ ఈర్ల కృష్ణ పుష్పమ్మ, పాశం రాంరెడ్డి పాల్గొన్నారు.

స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా, చౌటుప్పల్ చౌరస్తాల్లో ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్, యూత్‌కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ చేరాల సుధీర్, జక్కియాదగిరి, మహేశ్, అరుణ్, సురేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : మోత్కూరు ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భారతి ప్రధాన కార్యదర్శి, కవి గుమిడెల్లి వెంకన్న రాసిన గుమిడెల్లి శతకావిష్కరణకు సబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆ సంస్థ అధ్యక్షుడు, కవి దేవినేని అరవిందరాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జయశ్రీ, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, మహేందర్, మనోహరాచారి, రాజు, హన్మంతు, మనోహర్, యాకయ్య, అవిలుమల్లు, వెంకటేశ్వర్లు, అశోక్ పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

మోత్కూరు : మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సీపీఎం మండలం మహిళా సంఘం నాయకురాలు కొంపెల్లి ముత్తమ్మ డిమాండ్ చేశారు. మండలంలోని పాలడుగు గ్రామంలో మహిళా శాఖ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆ కార్యక్రమంలో బుర్ర ఎల్లమ్మ, కొంపెల్లి పూలమ్మ, నల్లబెల్లి ఎల్లమ్మ, కొంపెల్లి వరమ్మ, పూల శారద, లక్ష్మి, నర్సమ్మ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిరూరల్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్, మద్దుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ వీరేశం, చెక్క వెంకటేష్, జనార్ధన్, మాటూరి బాలరాజు, మామిడాల భిక్షపతి, ఉప్పలయ్య, నరేష్, చంద్రశేఖర్, కుమార్ పాల్గొన్నారు.

గుండాల : మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుధవారం డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షర్ఫోద్దిన్, నిలిగొండ మత్స్యగిరి, వెంకటేష్, భిక్షపతి, మహ్మద్ ఖలీమ్, వెంకన్న, రామచంద్రు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

అడ్డగూడూరు : అక్రమ కేసులకు భయపడేది లేదని అడ్వకేట్ పత్రేపాటి యుగంధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సోమిరెడ్డి, రవీందర్‌రావు, రమేష్, పాండు, లక్ష్మయ్య, రమేష్, మాదగిరి, మల్లేష్, వెంకన్న పాల్గొన్నారు.